మాజీ మంత్రి కేటీఆర్‌కు న్యూ ఇయర్ శుభాకాంక్షలు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు పూలబొకే అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

కోదాడటౌన్, జనవరి 3 : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కోదాడ నియోజక వర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ బుధవారం హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూలబొకె అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

మాజీ ఎమ్మెల్యే సైదిరెడ్డికి బీఆర్ఎస్ నాయకుల శుభాకాంక్షలు

మాజీ ఎమ్మెల్యే సైదిరెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ మండల నాయకులు

మఠంపల్లి, జనవరి 3 : హుజూర్‌నగర్ నియోజక వర్గ మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిని బీఆర్ఎస్ మఠంపల్లి మండల పార్టీ నాయకులు బుధవారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సైదిరెడ్డి మాట్లాడుతూ.. పార్టీ నాయకులు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఇరుగుపిచ్చయ్య, నాయకులు నవీన్‌నాయక్, రఘునాథపాలెం మజీద్ కమిటీ అధ్యక్షుడు హఫీజ్‌ఖాన్, మదీనా యూత్ సభ్యుడు సుబాని పాల్గొన్నారు.

జాన్‌పహాడ్ చెరువు నుంచి అక్రమంగా మట్టి తోలకం

మట్టిని తోలేందుకు సిద్ధంగా ఉన్న జేసీబీలు, ట్రాక్టర్లు

పాలకవీడు, జనవరి 3 : మండలంలోని జాన్‌పహాడ్ గ్రామ చెరువు నుంచి అనుమతులు లేకుండా ఐదు రోజులుగా అక్రమార్కులు యదేచ్ఛగా మట్టిని తోలుకు పోతున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. చెరువులో మట్టిని తీయాలంటే ఇరిగేషన్ శాఖ (ఐబీ) అధికారుల అనుమతి తప్పనిసరి. రైతులు సైతం మట్టిని తోలుకోవాలంటే అధికారుల అనుమతి తీసుకోవాలి. కానీ అక్రమార్కులు జేసీబీలను ఉపయోగించి పదుల సంఖ్యలో ట్రాక్టర్లతో మట్టిని తోలుకుపోతున్నారు. అడ్డుకోవాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నట్లు పలువురు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. దీనిపై ఇరిగేషన్ జేఈ సతీశ్‌ను వివరణ కోరగా చెరువు నుంచి మట్టి తోలాలంటే తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలి. జాన్‌పహాడ్ చెరువు నుంచి అక్రమంగా మట్టి తోలుతున్నారనే సమాచారం మాకు అందలేదు. పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

పెండింగ్ పనులు పూర్తి చేయాలి

● సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సైదులు

మోతె, జనవరి 3 : మండలంలోని రాఘవాపురం గ్రామంలో అసంపూర్తిగా ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సైదులు అన్నారు. ఈ మేరకు బుధవారం గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసంపూర్తిగా ఉన్న రెండు అంగన్‌వాడీ బిల్డింగ్‌లను పూర్తి చేయాలన్నారు. అలాగే గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలని, మిషన్ భగీరథ నీటిని ప్రతి ఇంటికి అందించాలని, గుడిబండ డొంకను రోడ్డుగా మార్చి రైతులను ఆదుకోవాలని, ఎస్సీ కమ్యూనిటీ హాల్‌ను నిర్మించాలని, రాఘవాపురం నుంచి సీతానగరం వరకు బీటీ రోడ్డు నిర్మించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ గుండాల గంగులు, నాయకులు కిన్నెర పోత్తయ్య, దోసపాటి శ్రీను, వీరబోయిన సుధీర్, విష్ణు మూర్తి పాల్గొన్నారు.

నేడు లిఫ్ట్ ఇరిగేషన్ అధికారులతో మంత్రి ఉత్తమ్ సమావేశం

కోదాడ టౌన్, జనవరి 3 : హుజూర్‌నగర్, కోదాడ నియోజక వర్గాల్లో ప్రస్తుతం ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల నిర్వహణ, మరమ్మతు, కొత్త లిఫ్ట్‌ల ప్రతిపాదనలపై లిఫ్ట్ ఇరిగేషన్ అధికారులతో రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి హైదరాబాద్ ఐడీసీ ముఖ్య కార్యాలయంలో గురువారం సమావేశం కానున్నట్లు అధికారులు తెలిపారు. అధికారులు సకాలంలో హాజరు కావాలని పేర్కొన్నారు.

కార్మికులతో మాట్లాడుతున్న సీఐటీయూ నాయకులు

హమాలీ కార్మికులను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలి

● సీఐటీయూ నాయకులు

నేరేడుచర్ల, జనవరి 3 : సీడబ్ల్యూసీ (సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్) హమాలీ కార్మికులను 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. బుధవారం నేరేడుచర్ల పట్టణంలోని సెంట్రల్ వేర్ హౌసింగ్‌లో ధాన్యం ఎగుమతి, దిగుమతి చేస్తున్న కార్మికులతో ఆయన మాట్లాడారు. రెండేండ్లకు ఓసారి రాష్ట్ర స్థాయిలో జరిగే రేట్ల ఒప్పందాన్ని అమలు చేయాలని, పెరుగుతున్న ధరలుకు అనుగుణంగా ధరలు పెంచాలని, ఈఎస్ఐ, పీఎఫ్ అమలు చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు పారేపల్లి శేఖర్‌రావు, రాంమూర్తి, నగేశ్, శ్రీను, సాంబయ్య, పాపయ్య, నాగరాజు, నాగయ్య, దేవోజి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9640400073/9160900024.
NT-319403-All

FLAT FOR SALE

★HAYATHNAGAR: Walkable Distance, Vijayawada Highway, Beside Bus Stop, Sup. Luxurious 3 BHK Flats, Ready to move, 2 side 30' Rd. Ph: 9247326642 / 9849801477.
NT-314488

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines, Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.

నల్లగొండ : 9182777626	నల్లగొండ : 9182777635	దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059	సూర్యాపేట : 9182777630	భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059	కోదాడ : 9182777196	తొలుపునూరి : 9182777638

అర్హులు ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలి

● జడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపికాయుగేంధర్‌రావు



తుంగతుర్తి : తూర్పుగూడెంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపికాయుగేంధర్‌రావు

తుంగతుర్తి, జనవరి 3 : అర్హులు ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని జడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపికాయుగేంధర్‌రావు అన్నారు. మండలంలోని తూర్పుగూడెం, బండరామారం గ్రామాల్లో ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి జగ్గూనాయక్, ఎంపీడీఓ భీమ్‌సింగ్‌నాయక్, తాసీల్దార్ యాదగిరి, సర్పంచ్ పూలమ్మ, ఉప సర్పంచ్ మహేందర్, ఎంపీటీసీ మడ్డి నాగలక్ష్మి పాల్గొన్నారు.

బొడ్రాయిబజార్ : రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ పథకాలు అందించాలని సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. పట్టణంలోని 9, 10, 25, 26, 40, 41 వార్డుల్లో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి మాట్లాడారు. కార్యక్రమంలో మెప్మా పీడీ రమేశ్‌నాయక్, కౌన్సిలర్లు ఆకుల కవితాలవకుశ, నిమ్మల ప్రవంతీశ్రీనివాస్, అంగిరేకుల రాజశ్రీ, నాయకులు పాల్గొన్నారు.

మేళ్లచెర్వు : మండలంలోని హేమ్లాతండా, వేపలమాధవరం గ్రామాల్లో ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణను అధికారులు ప్రారంభించారు. దరఖాస్తుల స్వీకరణను హుజూర్‌నగర్ ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి పరిశీలించారు. కార్యక్రమాల్లో తాసీల్దార్ జ్యోతి, ఎంపీడీఓ ఇసాక్‌హుస్సేన్, ప్రత్యేక అధికారులు శ్రీధర్, వెంకయ్య పాల్గొన్నారు.

ఆత్మకూర్.ఎస్ : ప్రజా పాలన గ్రామ సభల్లో భాగంగా మండలంలోని ముక్కుడుదేవులపల్లి, రామన్నగూడెం, గట్టికల్, ఏనుబాములలో అధికారులు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమాల్లో ప్రత్యేక అధికారులు వెంకట్‌రెడ్డి, నాగేంద్రశర్మ, ఎంపీడీఓ మల్సూర్‌నాయక్, తాసీల్దార్ కృష్ణయ్య, డీటీ పుష్ప, ఎంపీఓ సంజీవ, ఏఓ దివ్య, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

చివ్వెంల : దరఖాస్తుల స్వీకరణ నిరంతర ప్రక్రియ అని తాసీల్దార్ రంగారావు అన్నారు. మండలంలోని వల్లభాపురం, ఉండ్రుగొండ, ఎంజీనగర్‌తండా, రోళ్లబండతండాలో ప్రజా పాలన గ్రామ సభలను ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో డీఈఈ శ్రీనివాస్, ఎంపీడీఓ లక్ష్మి, డీటీ ఝాన్సీ, ఎంపీఓ గోపి, సంతోశ్ పాల్గొన్నారు.

తిరుమలగిరి : మండలంలోని జలాల్‌పురం గ్రామంలో ఎంపీడీఓ ఉమేశ్‌చారి దరఖాస్తులను స్వీకరించారు. గ్రామ సర్పంచ్ వెంకన్న, ఎంఈఓ శాంతయ్య పాల్గొన్నారు.

తుంగతుర్తి : మండల కేంద్రంతో పాటు వెంపటి, తూర్పుగూడెం గ్రామ సభల్లో ఎంపీడీఓ భీమ్‌సింగ్‌నాయక్, సర్పంచ్ అబ్బగాని పద్మ పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి బోయిన లింగయ్య పాల్గొన్నారు.

నాగారం : మండల పరిధిలోని పస్తాల గ్రామంలో సర్పంచ్ మల్యాల ఈశ్వరమ్మనాగయ్య, ఎంపీటీసీ బండగొర్ల నరేశ్ గ్రామస్తుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. తాసీల్దార్ బ్రహ్మయ్య, ఎంపీఓ దారా శ్రీనివాస్, ఏఓ పెందొండ గణేశ్, ఎంపీఓ దారా శ్రీనివాస్, ఎస్ఐ ఎర్ర సెదులుగౌడ్, ఉప సర్పంచ్ చిత్తలూరి రమేశ్‌గౌడ్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అనూరాధ పాల్గొన్నారు.

అర్వపల్లి : మండలంలోని రామన్నగూడెం, కొమ్మాలలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన గ్రామ సభలను ఎంపీపీ మన్నె రేణుకాలక్ష్మీనర్సయ్యయాదవ్, పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి ప్రారంభించి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రామారావునాయక్, తాసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు, సర్పంచులు పీరమ్మ, గంగాధరి వెంకటమ్మ, ఎంపీటీసీ బిక్యానాయక్, పాల్గొన్నారు.

పాలకవీడు : మండలంలోని బెట్టెతండాలో ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి శంకర్ పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీపీ గోపాల్, తాసీల్దార్ శ్రీదేవి, ఎంపీడీఓ వెంకటాచారి, ఎంపీఓ దయాకర్, జడ్పీటీసీ మాలోతు బుజ్జి, ఎంపీటీసీ బండావత్ యశోద, సర్పంచ్ మాలోతు మోతీలాల్ పాల్గొన్నారు.

గరిడేపల్లి : రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను పొందాలంటే ప్రతి ఒక్కరూ ప్రజా పాలనలో దరఖాస్తులను అందజేయాలని ఎంపీపీ పెండెం సుజాతా శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మండలంలోని ఎల్‌బీనగర్, రేగులగడ్డతండాలో దరఖాస్తుల స్వీకరణను పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమాల్లో తాసీల్దార్ బి.కవిత, డీటీ మానిక, సర్పంచులు సక్కుబాయమ్మ, ఉషా, జ్యోతి పాల్గొన్నారు.

మునగాల : మండల కేంద్రంలో దరఖాస్తుల స్వీకరణను తాసీల్దార్ ఆంజనేయులు పరిశీలించి మాట్లాడారు. మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యాలయం, జడ్పీహెచ్ఎస్, గణపవరం రోడ్డులో గల రైతు వేదిక నందు దరఖాస్తులు స్వీరించబడుతాయని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీఓ భూపాల్‌రెడ్డి, ఏపీఓ నగేశ్, పంచాయతీ కార్యదర్శి శేతా పాల్గొన్నారు.

కోదాడ టౌన్ : అర్హులైన ప్రతి ఒక్కరూ సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరనాయక్ అన్నారు. పట్టణంలోని 21వ వార్డులో కౌన్సిలర్ కట్టెబోయిన జ్యోతిశ్రీనివాస్‌యాదవ్‌తో కలిసి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఏఈ మల్లెల శ్రీనివాస్, మున్సిపల్ మేనేజర్ రాబిన్, ఆర్ఓ విజయేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

మోతె : మండలంలోని నామవరం, మామిళ్లగూడెం, రాఘవాపురం, ఉర్లుగొండ గ్రామాల్లో దరఖాస్తుల స్వీకరణను కోదాడ నియోజక వర్గ ప్రత్యేక అధికారి గూడ వెంకటేశ్వర్లు పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పన అధికారి మాదవరెడ్డి, తాసీల్దార్ ప్రకాశ్‌రావు, ఎంపీడీఓ హరిసింగ్, డీటీ సురయ్య పాల్గొన్నారు.

రేషన్ కార్డు కోసం ప్రత్యేకంగా దరఖాస్తు చేసుకోవాలి : కలెక్టర్

నేరేడుచర్ల : అభయ హస్తం దరఖాస్తుతో పాటు రేషన్ కార్డు కోసం అర్హులైన వారు ప్రత్యేకంగా దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అన్నారు. నేరేడుచర్ల మున్సిపాలిటీ 11వ వార్డులో కొనసాగుతున్న ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని పరిశీలించి మాట్లాడారు. అలాగే ప్రజలకు మౌలిక వసతుల ఏర్పాట్లపై అధికారులను ప్రశ్నించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, తాసీల్దార్ సైదులు, ఎంపీడీఓ శంకరయ్య, మేనేజర్ అశోక్‌రెడ్డి, కౌన్సిలర్లు కొణతం చిన్న వెంకట్‌రెడ్డి, బచ్చలకూరి ప్రకాశ్, రణపంగ నాగయ్య పాల్గొన్నారు.

నేరేడుచర్లలో అభయ హస్తం దరఖాస్తులను పరిశీలిస్తున్న కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

కమ్యూనిస్ట్ నాయకురాలు సుశీల మృతి

● ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి నివాళి

నాగారం, జనవరి 3 : ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు నాగారం గ్రామ తొలి సర్పంచ్ గుంటకండ్ల పిచ్చిరెడ్డి సతీమణి, ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకురాలు గుంటకండ్ల సుశీల (92) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. బుధవారం ఆమె భౌతికకాయాన్ని సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి సందర్శించి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆమె పార్థివ దేహాన్ని సూర్యాపేట మెడికల్ కళాశాలకు అప్పగించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఐజేయూ జాతీయ జనరల్ సెక్రటరీ శ్రీనివాస్‌రెడ్డి, గుంటకండ్ల రామచంద్రారెడ్డి, అంబయ్యగౌడ్, సోమయ్య పాల్గొన్నారు.

అధికారులు సమన్వయంతో పని చేయాలి

● ఎంపీపీ సుజాతాశ్రీనివాస్‌గౌడ్

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ సుజాతాశ్రీనివాస్‌గౌడ్

గరిడేపల్లి, జనవరి 3 : మండల సమగ్ర అభివృద్ధికి అధికారులు సమన్వయంతో పని చేయాలని ఎంపీపీ పెండెం సుజాతాశ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. వ్యవసాయానికి, గ్రామాలకు సంబంధించి ఒకే పీడర్లు ఉండడం మూలంగా విద్యుత్ సమస్యలను ఎదుర్కొవాల్సి వస్తుందని కావున వ్యవసాయానికి, గ్రామాలకు వేర్వేరు ఫీడర్ల ద్వారా విద్యుత్‌ను సరఫరా చేస్తే సమస్య ఉండదని పలువురు ప్రజా ప్రతినిధులు తెలుపగా విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లనున్నట్లు విద్యుత్ ఏఈ నాగేశ్ తెలిపారు. అర్హులైన వారికి రేషన్ కార్డులు వచ్చేలా అధికారులు చూడాలని రాయినిగూడెం, గానుగుబండ ఎంపీటీసీలు బి.సదీంప్, పి.పరమేశ్ కోరగా అర్హులందరికీ రేషన్ కార్డులు అందేలా చూస్తామని తాసీల్దార్ బి.కవిత తెలిపారు. అలాగే పలు శాఖలకు సంబంధించిన నివేదికలను అధికారులు సభలో చదువగా వివరాలను ప్రజా ప్రతినిధులు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ అబ్దుల్ సుభాని, ఎంపీఓ మౌలానా పాల్గొన్నారు.

మహాలక్ష్మి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

● కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

సూర్యాపేట, జనవరి 3 : రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం ప్రవేశ పట్టిన మహాలక్ష్మి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అన్నారు. బుధవారం సూర్యాపేట-మిర్యాలగూడెం మార్గంలో పల్లె వెలుగు బస్సులో ప్రయాణిస్తున్న మహిళా ప్రయాణికులతో ఆయన మాట్లాడారు. జిల్లాలో 60 శాతం మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణాన్ని విని యోగించుకుంటున్నట్లు తెలిపారు.

టెలికాం అడ్వైజరీ కమిటీ బోర్డు మెంబర్‌గా వెంకటేశ్వర్లు

వెంకటేశ్వర్లు

గరిడేపల్లి, జనవరి 3 : టెలికాం అడ్వైజరీ కమిటీ బోర్డు మెంబర్‌గా మండలంలోని పొనుగోడు గ్రామానికి చెందిన పోకల వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. ఈ మేరకు సంబంధిత శాఖ అధికారులు బుధవారం ఉత్తర్వులు అందజేసినట్లు ఆయన తెలిపారు. తన నియామకానికి సహకరించిన వారికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

మీగడంపహాడ్‌తండా పంచాయతీ భవనం ప్రారంభం

పాలకవీడు, జనవరి 3 : మండలంలోని మీగడంపహాడ్‌తండాలో నూతనంగా నిర్మించిన పంచాయతీ భవనాన్ని సర్పంచ్ భూక్యా రాంబాయి బుధవారం ప్రారంభించారు. ఈ స్థల దాత, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి భూక్యా రవినాయక్‌ను సన్మానించారు. కార్యక్రమంలో పీఎస్‌సీఎస్ చైర్మన్ యరెడ్ల సత్యనారాయణరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కిష్టిపాటి అంజిరెడ్డి, బొత్తలపాలెం సర్పంచ్ బోగాల వీరారెడ్డి, ఉప సర్పంచ్ భద్రూ విజయ, వార్డు సభ్యులు సరోజ, సైదు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు

చివ్వెంల. జనవరి 3 : మండలానికి చెందిన బాలుర సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి 5వ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ బొల్ల యాదయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరంలో 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు జనవరి 6వ తేది వరకు ఆన్‌లైన్‌లో రూ.100 చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 11న జరుగుతుందని వెల్లడించారు.

విశేష అలంకరణలో గోదా అమ్మవారు

బొడ్రాయిబజార్, జనవరి 3 : జిల్లా కేంద్రంలోని వేణుగోపాలస్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా గోదా అమ్మవారు విశేష అలంకరణలో మెరిసి మురిశారు. ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా 18వ రోజు బుధవారం దేవాలయంలో గోదా అమ్మవారిని ఆలయ ప్రధాన అర్చకుడు నల్లాన్ చక్రవర్తుల మురళీధరాచార్యులు భక్తుల నుంచి సేకరించిన రంగు రంగుల గాజులు, పూలతో విశేషంగా అలంకరించారు.

సావిత్రీబాయి పూలే ఆశయ సాధనకు కృషి చేయాలి

● తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం నాయకులు

బొడ్రాయిబజార్ : సావిత్రీబాయి పూలే చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం నాయకులు

బొడ్రాయిబజార్, జనవరి 3 : భారత దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, మహాత్మా జ్యోతిరావుపూలే సతీమణి సావిత్రీబాయి పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వసంత సత్యనారాయణపిళ్లై అన్నారు. సావిత్రీబాయి పూలే 194వ జయంతి సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు మట్టిపల్లి మల్లేశ్‌యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక పూలే విగ్రహం వద్ద ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. 173 సంవత్సరాల క్రితం బ్రిటీశ్ పాలనలోనే బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం, వారి సంక్షేమం కోసం ఉద్యమాలు, పోరాటాలు చేసిన గొప్ప దంపతులు సావిత్రీబాయి పూలే దంపతులు అని కొనియాడారు. కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు తలమల్ల హసేన్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి కంచుకొమ్ముల వెంకట్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఖమ్మంపాటి భిక్షపతి, బత్తుల కౌసల్య, జెల్లా కుశలవ, తాళ్లూరి వెంకన్న, కొమ్ము వెంకన్న, ఏడిండ్ల అశోక్, బి.వెంకటరత్నం పాల్గొన్నారు.

నేరేడుచర్ల : భారత దేశంలోని తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక చౌరస్తా వద్ద సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో బీఎస్పీ నియోజక వర్గ ఇన్‌చార్జి రాపోలు నవీన్‌కుమార్, సీపీఎం, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పారేపల్లి శేఖర్‌రావు, దూళిపాల ధనుంజయనాయుడు, బాల వెంకటేశ్వర్లు, జిలకర్ర రామస్వామి, కొదమగుండ్ల నగేశ్, రాచకొండ అజయ్, వెంకటేశ్వర్లు, సతీశ్‌రెడ్డి పాల్గొన్నారు.

నడిగూడెం : సావిత్రీబాయి పూలే ఆశయాలు సాధించాలని గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ధనవిజయలక్ష్మి అన్నారు. పాఠశాలలో సావిత్రీబాయి పూలే జయంతిని నిర్వహించారు. మహిళల అభ్యున్నతి కోసం కృషి చేసిన గొప్ప ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే అని కొనియాడారు.

దగ్ధమైన గడ్డి వాములను పరిశీలిస్తున్న జడ్పీటీసీ సైదిరెడ్డి

గడ్డివాములు దగ్ధం

హుజూర్‌నగర్ రూరల్, జనవరి 3 : బీఆర్ఎస్ లింగగిరి గ్రామ శాఖ అధ్యక్షుడు కాసర్ల నాగేశ్వర్‌రావుకు చెందిన 22 ట్రక్కుల గడ్డిని మంగళవారం గుర్తు తెలియని వ్యక్తులు దగ్ధం చేశారు. సుమారు రూ.2 లక్షలు నష్టం వాటిల్లినట్లుగా బాధితుడు తెలిపారు. బుధవారం ప్రమాద స్థలాన్ని జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి పరిశీలించారు. పోలీసులు విచారణ చేసి దుండగులను శిక్షించాలని కోరారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి అబ్దుల్ నఖి, సర్పంచ్ అంజిరెడ్డి, మైనార్టీ నాయకుడు మున్నీర్ ఉన్నారు.

చీరెల పంపిణీ

కోదాడ రూరల్, జనవరి 3 : సమాజంలోని పేదలకు సేవలు అందించడం అభినందనీయమని కౌన్సిలర్ సామినేని ప్రమీల అన్నారు. బుధవారం మండలంలోని దొరకుంటలో దాత హనుమంతరావు పేద మహిళలకు చీరెల పంపిణీ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో వరప్రసాద్‌రెడ్డి, రేపూరి వెంకటాచారి, సీతారామ్‌రెడ్డి, ఏర్నేనేని బాబు, గద్దె నరేందర్‌రావు, డాక్టర్ జబ్బార్, గద్దల వెంకటేశ్వర్లు, పాలకి సురేశ్, బురేల కరుణాకర్‌రావు, బ్రహ్మం, సోందు పాల్గొన్నారు.

పొలాల్లో నీరు నిల్వకుండా చర్యలు

పైప్‌లైన్ వేస్తున్న అధికారులు

అర్వపల్లి, జనవరి 3 : జాజిరెడ్డిగూడెం ఎన్‌హెచ్ 365 జాతీయ రహదారి వెంట కొత్తగూడెం రోడ్డు వద్ద రైతుల పొలాల్లో మురుగు నీరు నిలిచి సేద్యానికి పనికిరాకుండా పోతుండడంతో సమస్యను తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్‌కు దృష్టికి తీసుకెళ్లారు. డిసెంబర్‌లో పొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే నివారణ చర్యలకు ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ పొలాల నుంచి మూసీలోకి కాల్వ తవ్వించి సిమెంట్ పైప్‌లైన్ వేయించే పనులను బుధవారం ప్రారంభించారు. దాంతో రైతుల పొలాల్లో నీరు నిల్వకుండా మూసీలోకి ప్రవహించనున్నది. వె